క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యాన సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు. అదే విధంగా డీసీఎంఎస్ ఆధ్వర్యాన స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌లో కేంద్రాన్ని చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు.

తిరుమలాయపాలెం తహసీల్దార్‌గా సుధీర్

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం తహసీల్దార్‌గా సత్తుపల్లిలో ఎలక్షన్ డీటీగా పనిచేస్తున్న పి.సుధీర్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ పీ.వీ.రామకృష్ణ గత నెలలో పదవీ విరమణ పొందడంతో ఇన్నాళ్లు పెనుబల్లి మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా పనిచేసిన సుధీర్‌ను ఇక్కడకు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన సుధీర్ మండలంలోని రాకాసితండాలో పర్యటించారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఖమ్మంరూరల్: పేదల సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల అంతిమ ధ్యేయమని, అందుకోసం నిరంతర పోరాటాలు చేస్తున్నట్లు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండలంలోని ఏదులాపురంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు కూడు, గూడుతో పాటు నీడ కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. హామీలు అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు వెంపటి సురేందర్, చెరుకుపల్లి భాస్కర్, మిడకంటి చినవెంకటరెడ్డి, పెద్దగోపి, పొన్నం ఉమేష్, మిరియాల శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి



వినతిపత్రం ఇస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

ఖమ్మంసహకారనగర్: రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు బుధవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టరేట్‌లో ఆయనను కలిసిన నేతలు అర్హులైన వారికి ఈ పథకం వర్తింపజేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపీ, ఆవుల శ్రీనివాస్, వేగినాటి మాధవ్ ఉన్నారు.

తహసీల్దార్‌కు ..

ఖమ్మం మామిళ్లగూడెం: రేషన్ షాపుల్లో 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యాన బుధవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని, గ్యాస్ సబ్సిడీ సక్రమంగా వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ శిరోమణి, జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, జిల్లా ఉపాధ్యక్షుడు తుడుం ఝాన్సీ, డివిజన్ కార్యదర్శి ఇమిడి చైతన్య, నాయకులు లక్ష్మీభవాని, కవిత తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

రఘునాథపాలెం: మండలంలోని గణేశ్వరం ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు, విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	24		20
బెండకాయ	20	పాలకూర	4
పచ్చిమిర్చి	24		20
కాకర	38	చుక్కకూర	4
బీట్‌రూట్	26		20
బీర	48	తోటకూర	4
దొండ	30		20
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	80		20
గోరుచిక్కుడు	48	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	38		20
క్యాప్సికం	54	-ఖమ్మం వ్యవసాయం	

మరింత చేరువగా | మున్సిపాలన..

ఊపందుకున్న 'జోనల్' ఏర్పాట్లు
- వార్డు ఆఫీసర్లకు డివిజన్ల కేటాయింపు
- నేడు, రేపు కేఎంసీలో శిక్షణ



ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలక సంస్థలో విధులు నిర్వర్తిస్తున్న వార్డు ఆఫీసర్లకు కమిషనర్ అభిషేక్ అగస్త్య డివిజన్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో వార్డు ఆఫీసర్‌కు రెండు డివిజన్ల చొప్పున కేటాయించి, వారు అనుసరించాల్సిన విధానాలపై ఈ నెల 3, 4 తేదీల్లో టౌన్‌ప్లానింగ్ డీసీపీ, రెవెన్యూ అధికారి రోజూ ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. జోనల్ కార్యాలయాల్లో పాలన పూర్తి స్థాయిలో ప్రారంభమైన తర్వాత ఒకరిద్దరి వార్డు ఆఫీసర్ల జోనల్ కార్యాలయాలు మారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోందిఇక అకౌంట్ సెక్షన్‌కు జూనియర్ అకౌంట్ ఆఫీసర్లుగా ఎం.మురళి, వి.ఉపేందర్‌రావు, జి.రాజలను కేటాయించారు. డీబీ విభాగానికి ఎం.నరసింహారావు, జె.నాగరాజు, బి.సౌమ్యశ్రీ, ఎన్నికల విభాగానికి ఎస్‌కె.ఇమ్రాన్, టౌన్‌ప్లానింగ్ విభాగానికి జి.వెంకటేష్, పి.ఉదయ భాస్కర్, జి.రవీంధర్, కంట్రోల్ రూమ్‌కు పి.శ్రీలేఖ, కమిషనర్ సీసీగా బెందు వీరబాబును కేటాయిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జోనల్ వారీగా కేటాయించిన డివిజన్లు..

నార్త్ జోన్ కార్యాలయ పరిధిలో..

వార్డు ఆఫీసర్	డివిజన్లు	ఫోన్ నంబర్
చట్టు సుదర్శన్	1, 2	81868 45004
పూలబాల సతీష్	3, 6	76739 93821
యడవల్లి వినోద్‌కుమార్	4, 5	76740 18115
గోద వంశీ కృష్ణ	7, 8	76406 26603
దురిశెట్టి వెంకటేశ్వర్లు	9, 10	76710 75019

ఈస్ట్ జోన్ కార్యాలయ పరిధిలో..

వార్డు ఆఫీసర్	డివిజన్లు	ఫోన్ నంబర్
కొల్లి శైలజ	12, 13	89198 47337
వేముల మురళి	14, 15	91820 12920
తోకల ప్రత్యూష	11, 21	88973 96460
కొమ్మినేని అనురాధ	19, 20	76800 05191
అర్చన దొడ్డపనేని	22, 23	93900 88714

సౌత్ జోన్ కార్యాలయ పరిధిలో..

వార్డు ఆఫీసర్	డివిజన్లు	ఫోన్ నంబర్
బలవంతపు రాజ	16, 18	86867 42012
నోసిన రాజు	24, 26	76609 91318
భూక్యా నిరోష	25, 39	94935 82873
వలపదాసు హానీష	40, 42	90108 25345
బండి సంధ్య	37, 38	70322 61730

సెంట్రల్ జోన్ కార్యాలయ పరిధిలో..

వార్డు ఆఫీసర్	డివిజన్లు	ఫోన్ నంబర్
కారుమంచి యాదగిరి	41, 54	99597 96118
ఆలూరి ప్రేమ్‌కుమార్‌రెడ్డి	45, 49	98490 21852
నెల్లూరి సింధు	43, 44	99518 03518
టి.సాయికౌశిక్	51, 52	93462 67368
ఎస్.సందీప్	53, 57	99896 72781
ఎం.నాగరాజు	55, 56	96038 12260
ఏ.వసంత	50, 58	96038 86052

వెస్ట్ జోన్ కార్యాలయ పరిధిలో..

వార్డు ఆఫీసర్	డివిజన్లు	ఫోన్ నంబర్
ఎం.చరణ్	17, 27	81068 07760
పి.గణేష్	28, 29	84456 67493
టి.శివ	31, 32	80960 59718
ఎం.సుధాకర్	30, 34	96529 41855
భూక్యా ఉపేందర్	33, 36	70951 19486
డి.ఉపేందర్	35, 46	70950 73615
ఉమేష్ చంద్ర	47, 48	91823 73622
ఎం.వేణు	59, 60	70111 85469

అభివృద్ధి వైపు ఎల్‌ఆర్‌ఎస్ అడుగులు

- 26 పనులకు రూ.5 కోట్ల నిధులు
- 12 డివిజన్లలో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు
- త్వరలోనే ప్రారంభం కానున్న పనులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో మరిన్ని అభివృద్ధి పనులకు అడుగులు పడుతున్నాయి. అభివృద్ధిలో వెనుకబడి, సమస్యలతో సతమతమవుతున్న డివిజన్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ నిధులను ఖర్చు చేసుకునేందుకు అనుమతులు జారీ చేసింది. దీంతో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో 12 డివిజన్ల పరిధిలో 26 పనులను చేపట్టేందుకు 2007–08 ఎల్‌ఆర్‌ఎస్ నిధులను రూ.5 కోట్లు మంజూరు చేయాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య గతేడాది సెప్టెంబర్‌లో సీడీఎంఏ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. నగరంలో ఏఏ డివిజన్లలో ఏఏ పనులు చేపట్టబోతున్నామనే వివరాలను పరిశీలించిన ప్రభుత్వం ఇటీవల రూ.5 కోట్లు పనులను చేపట్టేందుకు అనుమతులు ఇచ్చింది.


విలీనం, శివారు ప్రాంతాల్లోనే..

ఎల్‌ఆర్‌ఎస్ నిధులను ఖర్చు చేసుకునేందుకు అధికారులు ప్రతిపాదించిన పనులన్నీ విలీనం, శివారు ప్రాంతాలకే ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. 12 డివిజన్లలో విలీన పంచాయతీలు అధికంగా ఉండడం గమనార్హం. పాత నగరంతో పోలిస్తే విలీన పంచాయతీలు, శివారు ప్రాంతాల్లో డ్రెయిన్లు, రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఆయా ప్రాంతాలపైనే పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

డివిజన్ల వారీగా ప్రతిపాదించిన పనులు..

డివిజన్	నిర్మాణం	నిధులు (రూ.లక్షల్లో)
3	సీసీ రోడ్డు	50
7	సీసీ డ్రెయిన్లు	19
10	సీసీ రోడ్డు	20
11	సీసీ రోడ్డు	4
15	సీసీ డ్రెయిన్లు	75
16	సీసీ రోడ్లు	20
18	సీసీ రోడ్లు, డ్రెయిన్లు	100
20	సీసీ రోడ్డు	20
21	సీసీ డ్రెయిన్లు	24
29	జయశంకర్ పార్క్‌కు ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్, ఇతర సౌకర్యాలు	50
57	సీసీ డ్రెయిన్లు	48.50
	సీసీ రోడ్డు	52.50
58	మెటల్ రోడ్డు	17

'బొమ్మా'లో 12నుంచి జాతీయస్థాయి ఫెస్ట్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పక్కన చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మంలోని బొమ్మా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఈనెల 12, 13వ తేదీల్లో జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవం నిర్వహిస్తున్నట్లుచైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు తెలిపారు. ఈవేడుకలకు సంబంధించి పోస్టర్లను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం ఆవిష్కరించగా చైర్మన్ వివరాలు వెల్లడించారు. ఈ ఫెస్ట్‌లో పోస్టర్, పేపర్ ప్రెజెంటేషన్, టెక్నికల్ క్విజ్, షార్ట్ ఫిల్మ్, ఫ్యాషన్ షో, ఫొటోగ్రఫీ, ట్రెజర్ హంట్ తదితర పోటీలు ఉంటాయని తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ సత్యప్రసాద్, కార్యదర్శి ఉదార్ శ్రీధర్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు బాలకృష్ణ, విజయబాలస్వామి, కిరణ్‌జ్యోతి, డాక్టర్ శివ, వేడుకల కన్వీనర్లు రంజిత్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన హోమం

ఖమ్మంఅర్బన్: ఖమ్మం యూపీహెచ్‌కాలనీలోని స్వయంభు శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరగిరి నాధుని రామాచార్యులు పరిరక్షణలో పూజలు జరిపి భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. ఈకార్యక్రమంలో ఆలయ బాధ్యులు కొమరయ్య, తిరుపతయ్య, మలుసూర్, జ్యోతిరెడ్డి, అంజయ్య, కొండలరావు, వీరన్న, మణికంఠ పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌ను కలిసిన కురుమ సంఘం నేతలు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావును ఖమ్మం నగర కురుమ సంఘం అధ్యక్షుడు దేవర వెంకన్నతో పాటు సంఘ బాధ్యులు బుధవారం ఖమ్మంలో కలిశారు. ఈ సందర్భంగా త్రీటౌన్ ప్రాంతంలోని బీరప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించాల్సిందిగా చైర్మన్ దంపతులను ఆహ్వానించారు. మార్కెట్ డైరెక్టర్ సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, నగర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు అల్లె సాయికిరణ్‌లతో పాటు కురుమ సంఘ నేతలు సైదులు, కొమరయ్య, నాగేశ్వరరావు, యాదయ్య, వెంకన్న, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



ప్లేట్లు పంపిణీ చేస్తున్న సీతారాములు

నేలకొండపల్లి: మండలంలోని కట్టుకాచారం పాఠశాలలో 50 మంది విద్యార్థులకు కాంగ్రెస్ నాయకుడు భూక్యా సురేష్‌నాయక్ ప్లేట్లు, గ్లాసులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ.. ప్రభుత్వ బడి అభివృద్ధిలో దాతలు పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామదాసునాయక్, ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్, కళ్యాణి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు శిక్షణ



శిక్షణలో పాల్గొన్న అధికారులు

తిరుమలాయపాలెం: విపత్తులను ఎదుర్కొనేందుకు ఒకరోజు క్షేత్ర పర్యటనలో భాగంగా మండలంలోని రాకాసితండాను అధికారులు సందర్శించి ఆపద మిత్రలకు(వలంటీర్లు) శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా రిసోర్స్ పర్సన్ నవాబ్‌పాషా మాట్లాడుతూ.. ఇలాంటి శిక్షణ ద్వారా భవిష్యత్‌లో విపత్తులను ఎదుర్కొందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధీర్, ఆర్‌ఐ వీరయ్య, పీఆర్ ఏఈ ప్రఫుల్‌కుమార్, ఏఈఓ నవనీత, సర్వేయర్ అప్పారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం.. సన్న బియ్యం పంపిణీ



బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

● **కామేపల్లి:** దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని రీతిలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం జాస్తిపల్లి, ముచ్చర్ల గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రేషన్ డీలర్లు లబ్ధిదారులకు సక్రమంగా బియ్యాన్ని పంపిణీ చేయాలని, తూకాల్లో తేడా రావొద్దని, పంపిణీ విషయంలో డీలర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఎస్సై సాయికుమార్, నాయకులు రమేశ్‌బాబు, శివయ్య, లక్ష్మయ్య, సత్యనారాయణ, గఱ్రూనాయక్, బావ్‌సింగ్, రామకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● **తిరుమలాయపాలెం:/రఘునాథపాలెం:** సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం తిరుమలాయపాలెం ఎర్రగడ్డ గ్రామంలో మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ ప్రారంభించగా.. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల ప్రతాప్, వంగూరి మౌనిక, గోవింద వినోద, చింతలపూడి రాము, లక్ష్మీనారాయణ, జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే రఘునాథపాలెంలో సొసైటీ చైర్మన్ తాతా రఘురాం ప్రారంభించగా.. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుడిపూడి శారద, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిన వెంకటనరసయ్య, నాయకులు రామారావు, ప్రసాద్, భగవత్, నందియా, మంగ్య, జగ్గయ్య, బుచ్చిబాబు, రామయ్య, మంగు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రఘునాథపాలెం మండలంలోని చిమ్మపుడిలో ఆత్మకమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు ప్రారంభించగా..కార్యక్రమంలో జానబోయిన పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతు బజార్ ప్రారంభం



ఖమ్మంవ్యవసాయం: నగరంలో భక్త రామదాసు కళాక్షేత్రం పక్కన పెవిలియన్ గ్రౌండ్‌కు ఆనుకుని ఏర్పాటు చేసిన రైతుబజార్ గురువారం ప్రారంభంకానుంది. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎంఏ అలీం బుధవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలో సమీకృత మార్కెట్ల పేర్లతో పలు మార్కెట్లను మూసివేయించి కొత్త బస్టాండ్, వీడీవోస్ కాలనీలో ఏర్పాటు చేయించారు. ఇవి ఆశించిన ఫలితాలు రాకపోవడంతో పలువురు రైతులు పెవిలియన్ గ్రౌండ్ వద్ద పూర్వపు రైతుబజార్‌ను తిరిగి ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మలను కోరారు. దీంతో రైతు బజార్‌ను పునరుద్ధరించి రైతుల పంటలు విక్రయించుకునేలా ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం, పరిసర ప్రాంతాలకు చెందిన 120 మంది రైతులకు మాత్రమే ఉద్యాన, మార్కెటింగ్ శాఖలు అవకాశం కల్పించాయి. గతంలో నిర్వహించబడిన రైతుబజార్ కావడం, నగరం నడిబొడ్డున పాత బస్టాండ్‌కు సమీపాన ఉండడంతో రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

తల్లికి తలకొరివిపెట్టిన తనయ

నేలకొండపల్లి: మండలంలోని సుర్దేపల్లి గ్రామానికి చెందిన పప్పుల భాగ్యమ్మ (90) బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. వీరిలో ముగ్గురు కుమారులు చనిపోవడంతో కుమార్తె వరలక్ష్మి తన తల్లికి తలకొరివి పెట్టింది. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరి భద్రయ్య, బోయిన వేణు, కడియాల శ్రీనివాసరావు, బట్టపోతుల సతీష్, కిరణ్, పోలంపల్లి నాగేశ్వరరావు, గంజికుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బహుజన యోధుడు సర్వాయి పాపన్న



ఖమ్మంమామిళ్లగూండెం: నివాళులర్పిస్తున్న గోపా బాధ్యులు

నేలకొండపల్లి/ఖమ్మంమామిళ్లగూడెం: బహుజన యోధుడు, గోల్కొండ కోటను జయించిన మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పలువురు వక్తలు అన్నారు. బుధవారం పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండలం పైనంపల్లిలో శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ మారగాని వెంకయ్య ఆధ్వర్యాన నివాళులర్పించగా, ఖమ్మం శ్రీనివాస నర్సింగ్ హోమ్‌లో 'గోపా'ఆధ్వర్యాన నాయకులు నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. జనగామ జిల్లాకి సర్వాయి పాపన్న పేరు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పైనంపల్లి కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మయ్య, వీరబాబు, వెంకటేశ్వర్లు, నరసింహారావు, రమేష్, ఉపేందర్, సత్యం తదితరులు పాల్గొనగా, ఖమ్మంలో గోపా బాధ్యులు రాజశేఖర్, శ్రీనివాస్, యాదగిరి, గోపా జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

కేఎంసీ సమాచారం..

● **పదవీ విరమణ పొందిన సిబ్బందికి సన్మానం**



సిబ్బందిని సత్కరిస్తున్న కమిషనర్ అభిషేక్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలక సంస్థలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎన్.నరసయ్య, డ్రైవర్ కె.భద్రయ్యలు పదవీ విరమణ పొందడంతో బుధవారం కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య వారిని సన్మానించి పదవీ విరమణ పత్రాన్ని అందించారు. అనంతరం కేఎంసీకి వారు చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, శానిటేషన్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

● **నీళ్ల కోసం ఇబ్బందులు..**

కేఎంసీ కార్యాలయంలో భవనంపై ఉన్న వాటర్ ట్యాంక్ మరమ్మతులకు గురికావడంతో మరమ్మతు పనులు చేపట్టారు. దీంతో కార్యాలయంలో నీటి సరఫరా నిలిచిపోయింది. బుధవారం బాత్‌రూమ్‌ల్లోకి, హ్యాండ్ వాష్ సింక్‌లకు నీరు రాకపోవడంతో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందితో పాటు వివిధ సేవల కోసం కార్యాలయానికి వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాటర్ ట్యాంక్ మరమ్మతు పనులు మరో మూడు రోజులు సమయం పట్టనుండడంతో కమిషనర్ ఆదేశాలతో ఇంజనీరింగ్ అధికారులు కార్యాలయంపై మరో సింథటిక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేసి నీరు సరఫరా అయ్యేలా కనెక్షన్లు ఇచ్చారు. గురువారం నుంచి నీటి సరఫరా అవుతుందని అధికారులు వెల్లడించారు.

● **జోనల్ కార్యాలయ పనుల పరిశీలన..**

ఖమ్మంఅర్బన్: నగరంలోని బల్లెపల్లిలో ఏర్పాటు చేస్తున్న జోనల్ కార్యాలయ పనులను డీఈఈ ధరణికుమార్ బుధవారం పరిశీలించారు. జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించి, పౌర సేవలు ప్రారంభించేందుకు వీలుగా కార్యాలయ పనులు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని అన్నారు.

సన్మానం..

ఖమ్మం మామిళ్లగూడెం: జిల్లా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం, రాష్ట్ర మహిళా సంఘ నాయకురాలు మోతుకూరి విజయశాంతను జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన బుధవారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు వెలిగేటి చంద్రమోహన్, శ్రీ జిల్లా వెంకటేశ్వర్లు, గజేంద్రుల నాగేశ్వరరావు, అనాసి రాధాకష్ణ, ఉదారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురిపై కేసు నమోదు

ఖమ్మంఅర్బన్: బల్లేపల్లికి చెందిన పాస్టర్ అజయ్‌బాబు ఇచ్చిన ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు చేశామని ఖమ్మం అర్బన్ సీఐ భానుప్రకాష్ తెలిపారు. తనపై తప్పుడు సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడమే కాక బెదిరిస్తున్నారని వారిపై అజయ్ ఫిర్యాదు చేశాడని వెల్లడించారు.

భూముల వేలాన్ని నిరసిస్తూ ఆందోళన



ఖమ్మంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు



తిరుమలాయపాలెంలో ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

తిరుమలాయపాలెం/ఖమ్మంమామిళ్లగూడెం/ఖమ్మంమయూరిసెంటర్: హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల ప్రభుత్వ భూములను వేలంపాట వేయడాన్ని నిరసిస్తూ తిరుమలాయపాలెంలో సీపీఎం ఆధ్వర్యాన బుధవారం ఆందోళన నిర్వహించారు. అలాగే ఖమ్మంలో ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యాన ర్యాలీ తీసి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆందోళనలో పాల్గొన్న నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెంలో పార్టీ మండల కార్యదర్శి శ్రీను మాట్లాడగా.. కార్యక్రమంలో నాయకులు దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరావు, కాంపాటి బాబురావు, సత్యనారాయణ, యాదగిరి, నాగేశ్వరరావు, వెంకన్న, సుందర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్‌సీయూ భూములను అమ్మే కుట్రలపై పోరాటాలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య పిండిప్రోలులో జరిగిన సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నాగేశ్వరరావు, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే ఖమ్మంలో ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇటికాల రామకృష్ణ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మస్తాన్, జిల్లా అధ్యక్షుడు మంద సురేష్ మాట్లాడగా.. వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు సుధాకర్, శివ, మనోజ్, రాజు, అజయ్‌సాగర్, బాను, సాయి, వినోద్, ప్రతాపు, గణేష్, గోపి తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఎం నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఖమ్మంలో సీపీఎం నేతలు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, సుబ్బారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, బండి పద్మలతో పాటు మనోహర్, నవీన్ రెడ్డి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే లాఠీచార్జ్‌ను ఖండిస్తూ పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యాన నగరంలోని ఎస్‌ఆర్‌అండ్‌బీ జీఎన్‌ఆర్ కళాశాల వద్ద దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జాతీయ నాయకుడు నామాల అజాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్‌లతో పాటు వినయ్, యశ్వంత్, ప్రసాద్, అన్వేష్, నసీర్, వరుణ్, గణేష్, అలేఖ్య, కావ్య తదితరులు పాల్గొన్నారు.